


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 22 జులై 2025 పేజీలు 10


## మల్కాజిగిరిలో...

# అంగరంగ వైభవంగా బోనాలు

- ఉత్సాహంగా ఫలహారం బండ్ల ఊరేగింపు
- బోనాల ఉత్సవాలు ఐక్యతకు ప్రతీక
- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆషాడమాస బోనాల ఉత్సవాలు ఐక్యతకు ప్రతీక అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బోనాల ఉత్సవాలను పుర స్కరించుకొని సోమవారం మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు వేడుకకు ఆయన హాజరై అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని ఊరేగిం పును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు హజరైన సంఘ సేవకుడు మండలి రాధాకృష్ణా యాదవ్, బీఆర్ఎస్ నేతలు మేకల రాము యాదవ్, జీకె హన్మంత రావులతో పాటు ఇతర గౌరవ అతిథులను ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు ఎంతో మిగతా 2లో



## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా బోనం నిలుస్తుందని, శ్రావణమాసంలో వచ్చే వరదలు, అంటువ్యాధుల నుంచి కాపాడాలని ప్రజలు అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహిస్తారని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని మూడు గుళ్ల దేవాలయంలో మిగతా 2లో

## లాల్‌దర్వాజాలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో

# భవిష్యవాణిని వినిపించిన స్వర్ణలత

- ఎంతో ఉత్కంఠభరితంగా సాగిన భవిష్యవాణి కార్యక్రమం
- నేను సింహవాహినిగా....కలకత్తా కాళిమాతాగా ఉజ్జయినీ మహంకాళిగా వెలిశాను... దేశ ప్రజలకు ఏం కాకుండా కాపాడుకుంటాను.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని సోమవారం లాల్‌దర్వాజాలోని చారిత్రాత్మకమైన శ్రీ సింహవాహినీ మహంకాళి అమ్మవారి ఆలయంవద్ద గావు,బలిగంప,రంగం కార్యక్రమాలు అత్యంత వైభవంగా,ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఇసుక రాలనంత మిగతా 2లో



## డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించిన నగర ట్రాఫిక్ డి.సి.పి.-2 ఎస్. శ్రీనివాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్,నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ డేవిస్ జోయల్ ఆదేశాలమేరకు పగలుసైతం నగర ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం ఖైరతాబాద్ జంక్షన్‌వద్ద నగర ట్రాఫిక్ డి.సి.పి.-2 ఎస్.శ్రీనివాస్,అదనపు డి.సి.పి. ఎ. రాములు, సెంట్రల్ జోన్ ఏ.సి.పి. ఎస్.మోహన్‌కుమార్‌ల పర్యవేక్షణలో,సైఫాబాద్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదీరెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలో ఓ స్కూల్ బస్సు డ్రైవర్ మద్యం సేవించి, డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డాడు. ఈ తనిఖీలో పలువురు ట్రాఫిక్ ఎస్.ఐ.లు,ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# లాల్‌దర్వాజాలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో భవిష్యవాణిని వినిపించిన స్వర్ణలత

**మొదటి పేజి తరువాయి :**మంది భక్తులు భారీగా తరలివచ్చారు. **అమ్మా...నీకు అన్ని చేశాం....** అన్ని రకాల తొమ్మిది రోజులపాటు పూజలు చేశాం తల్లి.....మమ్ములను కాపాడవల్సిన బాధ్యత మీపైనే ఉంది తల్లి.....మీరు నాకు సమర్పించిన అన్ని రకాల పూజలను ఎంతో సంతోషంగా అందుకున్నా బాలుడా....నేను మీ పొలిమేరచుట్టూ తిరుగుతూనే ఉన్నా.... నా పిల్లలను కాపాడుతూనే ఉన్నా...కానీ మీరు చేసిన పాపాలవల్లనే ఈ దుష్ట ఆలోచన,దుష్ట బుద్దులు జరుగుతున్నాయి బాలుడా. ...తల్లిదండ్రులను తీసుకెళ్లకుండా,కన్న పిల్లలను లేకుండా పోతున్నారు రా బాలుడా.... అది మీరు చేసిన పాపం నేను చెప్పింది కాదు బాలుడా....

**ఆనందం....సంతోషం.....**నాకు గడప.. .గడప...నుంచి సాకా రావాలి....యాప బిళ్ళలతో సాకలు పెట్టాలి.... పప్పు,బెల్లంతో వైనాలు ఇచ్చుకోవాలి....శుక్రవారం,మంగళవారం,గురువారం రోజుల్లో పసుపు,బొట్టులు ఇచ్చుకుని ముత్తయిదువలు నాదగ్గరకువచ్చి,హారతి ఇచ్చి, వాళ్ళ ఇంటికి శాంతికోసం వేడుకోవాలి బాలుడా.... దేవాలయ విస్తీర్ణం గురించి అమ్మవారిని అడుగుగా, చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉందమ్మ....నేను ఉన్న దగ్గరనే ఉంటాను. బాలుడా నన్ను మాత్రం ఏక్కడకు కదపకూడదు......మీకు నచ్చినట్లు విధంగా, మీరు ఆలోచన చేసినవిధంగా మీరు ఏంత పెద్దదిగా చేసుకున్ననేను ఏక్కడ ఉండను అక్కడనే ఉంటా..... మీరు చేసే ఆలోచనలకు దారిచూపిస్తా... కలలో నీడలో వచ్చి అన్ని చూయిస్తా బాలుడా....

మీకు కాకుండా పొలిమేరలోఉన్న వారంరి రి ఆలోచనకూడా అదే....కాని సమయము.... సందర్భం రావాలి బాలుడా...

ఉగ్రవాదులనుంచి,వారి ఆరాచకాలనుంచి మమ్ములను రక్షించండి తల్లి.... అంటూ విన్నవించగా, అందుకు అమ్మవారు ....దుర్గార్గులు,దుష్టులు వాళ్ళు చేసింది వారే అనుభవిస్తారు. , నా పిల్లలను నేను కాపాడుకునే వస్తున్నాను. నా కొడుకులు అందరు,ఆడ బిడ్డలుకల్సి దుష్టులను పారద్రోలుతున్నారు. ... నేను సింహావాహీనీగా వెలిసినా.... కలకత్తా కాళిగా.... ఉజ్జయినీ మహంకాళిగాఉన్నా... ..వర్షాలు ఉన్నాయి...అన్ని కాలాలు,అన్ని విధాలుగా నడుస్తునే ఉన్నాయి. కాని మీ దుర్బుద్ధి,దురాలోచనలు మీరు చేసిన పాపాలవల్ల ఏప్పుడు ఏమి ఇవ్వాలో ఇస్తున్నాను ఏవరిని ఏవిధంగా కాపాడుకోవాలో ఆవిధంగానే కాపాడుకుంటూ వస్తున్నాను. నేను ముందు ఉండి,ఏవిధంగా నడిపించుకోవాలో, ఆవిధంగా నడిపించుకుంటాను ..... దేవాలయ అభివృద్ధికోసం రూ.20కోట్లను సి.ఎం. రేవంత్‌రెడ్డి కేటాయించారని, మంచి చేసిన వారికి,వారి పిల్లలుకూడ మంచిగానే ఉంటారు.... నా పిల్లలందరిని ఏప్పుడు ఆశీర్వదిస్తూ ఏవరికి ఏమి ఇవ్వాలో నాకు తెలిసినంత మీకు తెలియదుకాదా... .మీ వైభవం ఢిల్లీవరకు తీసుకెళ్ళి బోనాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం తల్లి....నేను చేపించుకుంటున్నాను,మీరు చేస్తున్నారు. మీరు పిల్లలను మంచి దారిలో పెట్టండి. పిల్లలకు మంచి బుద్ధులు నేర్పించండి, దీనివల్ల ఏలాంటి దుర్బుద్ది రాదు.... అందుకే ఐదు వారాలు యాపతో అభిషేకం చేసిన రోజున ఆ రోజు బోనం పెట్టండి బాలుడా....

.నా ఆశీర్వాదాలు లేకుండా చేస్తున్నారా.... మీరు నాకోసమే చెప్పుకుంటున్నారు బాలుడా....అందుకే నాకు ఐదు వారాలు యాప బిళ్ళలతో సాకా పోసి,గండ దీపాలు ఇంటపెట్టి, నాకు ఆఖరి వారం రోజు బోనాలు,బోనం ఏక్కించి, నాకు అభిషేకం చేసిన రోజున నాకు బోనం పెట్టండి బాలుడా..... మీ మంచి ఆలోచనలను కలలో నేను నీడలో వచ్చి చూయిస్తూనే ఉన్నా.....అంటూ అమ్మవారు భవిష్యవాణిని వినిపించారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులు ఎంతో భక్తి,శ్రద్ధతో అమ్మవారి భవిష్యత్తును తిలకించారు. ఈ సందర్భంగా ఏలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండ నగర పోలీసులు, ఆలయ కమిటీ ప్రతినిధి బృందం భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా లాల్‌దర్వాజా పరిసర బస్తీలు,రోడ్లు భక్తులతో పూర్తిగా క్రిక్కిరిసిపోయింది.

# బిఎన్‌రెడ్డినగర్‌లో అంగరంగ వైభవంగా పలహారపు బండి ఊరేగింపు



వన స్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆషాడ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కెడినగర్ చౌరస్తాలో నెలకొన్న శ్రీ పోచమ్మ దేవాలయం చైర్మన్ ముద్దగౌని శేఖర్‌గౌడ్ స్వగృహం అయిన సాహెబ్‌నగర్ నుండి పలహారపు బండి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. యువకుల నృత్యాలు, శివసత్తుల పూనకాలు, డప్పు వాయిద్యాల మధ్య జరిగిన పలహారపు బండి ఊరేగింపు కార్యక్రమంలో కాలనీల వాసులు, ప్రముకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను తిలకించారు. ఈ సందర్భంగా స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, దేవాలయం కమిటి చైర్మన్ ముద్దగౌని శేఖర్‌గౌడ్‌లు మాట్లాడుతూ వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ ప్రాంతాల్లో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని ఉత్సవాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారని తెలిపారు. తెలంగాణ బోనాల పండుగ అంటే ఒక ఇంటికో ఊరికో పరిమితమయింది కాదని రాష్ట్ర వ్యాప్తంగా కోలాహలంగా జరుపుకునే పండుగ అన్నారు. తెలంగాణలోని అత్యంత ప్రముఖమైన, ప్రాచీనమైన సాంస్కృతిక ఉత్సవాలలో బోనాల పండుగ ఒకటని, ఈ పండుగ ఆరు వందల సంవత్సరాలకు పైగా చరిత్రను కలిగి ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. పల్లవుల పాలన కాలం నుండి ఈ పండుగకు మూలాలు ఉన్నాయని చరిత్రకారులు చెబుతున్నట్లు ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

# సాంసంగ్ గాలక్సీ Z ఫోల్డ్ 7 Z ఫ్లిప్ 7 గ్రాండ్ లాంచ్ హర్షవర్ధన్ రాణి






హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : కరణ్ బజాజ్ – సీఈఓ బజాజ్ ఎలక్ట్రానిక్స్, నటుడు హర్షవర్ధన్ రాణే ఆదివారం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో అఖిలేష్– మార్కెటింగ్ హెడ్ (సౌత్) సాంసంగ్ , బాలాజీ %=%– సేల్స్ హెడ్ (సౌత్) సాంసంగ్ మరియు ఇతరులతో కలిసి సాంసంగ్ గాలక్సీ %$_\gamma$% ఫోల్డ్ 7 %డ $_\gamma$% ఫ్లిప్ 7 ను ఆవిష్కరించారు.బజాజ్ ఎలక్ట్రానిక్స్ సరికొత్త శామ్‌సంగ్ గెలాక్సీ %$_\gamma$% ఫోల్డ్ 7 %డ $_\gamma$% ఫ్లిప్ 7 యొక్క గ్రాండ్ ఆవిష్కరణను నిర్వహిస్తోంది. నటుడు హర్షవర్ధన్ రాణే హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో ఇప్పటివరకు అత్యంత సన్నని మరియు తేలికైన అవతార్‌లో మరియు స్లిమ్డ్ డౌన్ శామ్‌సంగ్ గెలాక్సీ %$_\gamma$% ఫ్లిప్ 7లో వచ్చిన గెలాక్సీ %$_\gamma$% ఫోల్డ్7ను ఆవిష్కరించారు.రోజువారీ పరస్పర చర్యలను మెరుగుపరచడానికి ఖచ్చితమైన ఇంజనీరింగ్ మరియు శక్తివంతమైన తెలివితేటలను సజావుగా మిళితం చేస్తూ, గ్యాలక్సీ ఫోల్డ్ 7 ఇప్పటివరకు దాని సన్నని మరియు తేలికైన అవతార్‌లో వస్తుంది. గాలక్సీ %$_\gamma$% ఫ్లిప్ 7 స్లిమ్ చేయబడింది మరియు అంతటా మెరుగుపరచబడింది మరియు ఇప్పుడు పెద్ద బ్యాటరీ మరియు మరింత పెద్ద డిస్‌ప్లేను కలిగి ఉంది – అన్నీ మరింత కాంపాక్ట్ రూపంలో ఉన్నాయి. గాలక్సీ Z ఫోల్డ్7 మరియు Z ఫ్లిప్ 7 లను ముందస్తు ఆర్డర్ చేసే కస్టమర్‌లు 24 నెలల నో కాస్ట్ ఈ అమ్మాయి తో పాటు INR 12,000 విలువైన ముందస్తు ఆర్డర్ ప్రయోజనాలను పొందుతారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనం

**మొదటి పేజి తరువాయి :**నిర్వహించిన బోనాల జాతర ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలతో ప్రజలంతా ఐకమత్యంతో జరుపుకునే వేడుకలు బోనాలు అని అన్నారు. ప్రజలంతా ఎల్లమ్మ తల్లి దయతో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కావడి చంద్రా రెడ్డి, గోపాల్ రెడ్డి, సత్తి రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు బల్వంత్ రెడ్డి పటేల్, సామల నర్సింహా రెడ్డి, పెద్ది మల్లేశం, మురళీ గౌడ్, నరహరి గౌడ్, నార్లకంటి నగేష్, బిక్షపతి గౌడ్, వీరా రెడ్డి, నాయకులు మధు రెడ్డి, నార్లకంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, శంకర్ రెడ్డి, నల్ల ప్రసాద్, నారాయణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో... అంగరంగ వైభవంగా బోనాలు

**మొదటి పేజి తరువాయి :**ప్రాధాన్యత ఉందన్నారు. తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయా లను చాటి చెప్పే ఈ వేడుకను ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవటం ఆనవాయితీగా వస్తుందన్నా రు. తెలంగాణ ప్రజలు ఎంతో ఇష్టదైవంగా భావించే పండగ ఈ బోనాల వేడుక అన్నారు. మహిళలు తమ ఇంటి నుంచి నెత్తిన బోనం ఎత్తుకొని అమ్మవారి ఆలయా లకు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారన్నా రు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల లయబద్ధమైన ఆటలతో అడుగడుగున అమ్మవారి ఆలయాలు భక్తుల రాకపోకలతో సందడి వాతావరణం నెలకుంటుందని తెలి పారు. జంటనగరాల్లో లష్కర్ బోనాల తరువాత మల్కాజిగిరిలో నిర్వహించే బోనాల పండుగకు అంతటి ప్రాధాన్యత ఉందంటే కారణం ఇక్కడి ప్రజలు గత కొన్ని దశాబ్దా లుగా బోనాల ఉత్సవాలను అంగరంగ వైభ వంగా నిర్వహించటమే ప్రధాన కారణమని తెలిపారు. వరుసగా రెండు రోజుల పాటు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకు నే బోనాలు వేడుకలను సోదరభావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవ టం అభినందనీయని ఈ సందర్భంగా ఎమ్మె ల్యే, ఉత్సవ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానికులు , వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



యూసుఫ్ గూడ డివిజన్ గ్రీన్ బావార్చి వద్ద పలారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాగంటి వజ్రనాథ్, **జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్**

# అబ్దుల్ రషీద్‌కు కాళోజి పురస్కారం. .!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హిందు పురం లో ఫారూఖ్ ఖాన్ రచించిన భారతీయ ముస్లిం లెజెండ్స్, గ్రంథావిష్కణసందర్భంగా ప్రముఖతెలుగు రచయిత,అనువాదకుడు,కవి అబ్దుల్ రషీద్ సేవలను గుర్తించి ప్రజాకవి కాళోజి నారాయణరావుసాహితీ సేవా పురస్కారం 20025 తో సత్కరిస్తున్నఇంటర్ నేషనల్ గాయకుడు గజ్రశ్రీనివాస్ ఉమర్ ఫారూఖా?న్ తదితరులు.ఈమేరకు రషీద్ ఓ ప్రకటనలో తెలిపారు.

### శ్రీదేవి రాజనాలకు గురు పౌర్ణమి సందర్భంగా

## గురువులకు పాదాభివందనాలు..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మయూరి నృత్య లయ సంస్కృతిక సేవ సమితి వారి కూచిపూడి భరతనాట్యము ప్రదర్శన సందర్భంగా గురువులకు వందనాలు పాదాభి వందనాలు అని అన్నారు, గురువులకు అభినందనతెలిపే సభా కార్యక్రమంలో పాల్గొన్న సభను ఉద్దేశించి శ్రీమతి శ్రీదేవి రాం కుమార్ రాజనాల గారు ఈ సంస్థ స్థాపించి దాదాపు 14,15, సంవత్సరాలు కావొస్తుంది ఎంతోమంది విద్యార్థులకు ఒక పది కాలాలపాటు గుర్తు చేసుకునే విధముగా కళలో పిల్లలకు ప్రాధాన్యత ఇచ్చి పిల్లలను కూచిపూడి భరతనాట్యము మరియు పేరని నృత్యం లలో వాళ్ల ఎదుగుదలలలో తన పాత్ర చాలా గొప్పది,

– అన్నారు అంజనీ కుమారి.

స్థితిగతులు బట్టి మనం అంచనా వేసుకోవచ్చు, మన రోజువారి సమయంలో కొంత టైం పిల్లలతో కలిసి వారి అభిరుచులకు ప్రాధాన్యతీ మన సాంప్రదాయ సాంస్కృతిక గురించి వారికి చెబుతూ మనం ముందుకు సాగితే వస్తదైన కుటుంబం సమాజానికి మనం ఇవ్వగలిగిన వాళ్ళం అవుతాము..

అన్నారు ప్రస్తుత పరిస్థితుల్లో నృత్య గురువులు దొరకటం అందులో శ్రీదేవి గారి లాంటి కళల పట్ల భారతీయ సాంస్కృతి సాంప్రదాయాల పట్ల అభిరుచి కలిగిన వాళ్లు దొరకటం చాలా అదృష్టం, ఇలాంటి అవకాశాలను మనము అందిపుచుకొవాలన్నారు

అవగాహన కల్పిస్తే మనతో పాటు మన సమాజం కూడా ఒక ఆహ్లాద వాతావరణంలో ఉంటూ నేటి యువతకు ఒక రుచికరమైన సమాజాన్ని ఇవ్వగలిగిన వాళ్ళము అవుతాము... మన కుటుంబంలో ఒక వ్యక్తి లాగా సెల్ఫోన్ కొనఈ కార్యక్రమం చిక్కడపల్లిలోని త్యాగరాజ గాన సభ మెయిన్ హాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగింది, నాట్య గురువులకు అందరిని సన్మానించుకుంటూ, కూచిపూడి భరతనాట్యము పోప్ నృత్యములో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమిటీ హాల్‌లో ప్రసాద్ హాస్పిటల్ సౌజన్యంతో గణేష్ ప్యాకర్స్ అండ్ మూవర్స్ టెంట్ హౌస్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా లోకాయుక్త డీఎస్పీ విద్యాసాగర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టెంట్ హౌస్ సమ్మెట ప్రసాద్ మాట్లాడుతూ..

ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలని శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునే దిశగా ఇలాంటి హెల్త్ క్యాంపులు ఎంతో అవసరం అన్నారు.

శిబిరంలో ఈసీజీ, 2%ఔ% ఎకో, ఎక్స్‌రే, బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోడులు, ఔషధాలు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ హెల్త్ క్యాంప్‌లో 400 మందికి పైగా కాలనీ వాసులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్స్, స్టాప్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారిన ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం కావా?

▶▶ సమస్యలు పరిష్కారం కాకపోతే సామూహిక నిరాహార దీక్ష ▶▶ ఔట్ సోర్సింగ్ నియామకాలు వద్దు

▶▶ అన్ని కేటగిరీలలో రెగ్యులర్ నియామకాలు చేపట్టాలి ▶▶ పనిభారాలు తగ్గించాలి,వేదింపులు ఆపాలి ▶▶ కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల కృషి ఎనలేనిదని, ప్రభుత్వాలు మారిన ఇప్పటివరకు కార్మికుల సమస్యలు సమస్యలుగానే దర్శనమిస్తున్నాయని టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రేస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనీఫేస్టోలో పెట్టిన సమస్యలు ప్రభుత్వం వచ్చి 20 నెలలు అవుతున్న పరిష్కరించకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరం నుండి 3038 పోస్టులకు శాంక్షన్ ఇచ్చినాము రిక్రూట్ చేస్తున్నామని పదే పదే చెప్పుకుంటు ఆ నియామాకాలు చేపట్టకుండ ఆర్టీసీ చరిత్రలో లేని విధంగా ప్రయివేటు ఏజెన్సిల ద్వార ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ల,కండక్టర్ల నియామాకాలు చేపట్టడాన్ని ఆయన ఖండించారు. మహాలక్ష్మి పథకం వలన పెరిగిన రద్దికీ అనుగునంగా బస్సులు పెంచకుండ, రిటైర్ అయిన వారి స్థానంలో నియామాకాలు చేపట్టకుండ ఉన్న కార్మికుల పైన విపరీతమైన పనిభారాలు పెంచుతూ కార్మికులను వేధిస్తున్నారన్నారు. కార్మిక సమస్యలపైన పలు పర్యాయాలు ప్రభుత్వానికి,ఆర్టీసి యాజమాన్యానికి వినతి పత్రాలు ఇచ్చినా, బస్సు భవన్ ముట్టడించినా కాంగ్రేస్ ప్రజా పాలనలో కార్మిక సంఘాలతో మాట్లాడక పోవడాన్ని టిజిఎస్ ఆర్టీసీ స్టాఫ్%డ%వర్కర్స్ యూనియన్ ఐఎన్టీయుసీ తీవ్రంగా ఖండిస్తూ తక్షణమే ఈ క్రింది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా 2021 వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగ మాస్టర్ ఫే స్కేల్ ఇవ్వాలి , అర్టీసీలో గత ప్రభుత్వం యూనియన్లను అనుమతించకుండ వెల్ ఫేర్ కమిటీలను ప్రోత్సయించిది. కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 20 మాసాలైన ఒక్క రుపాయి ఖర్చు లేని వెల్ ఫేర్ కమిటీలను రద్దు చేసీ ట్రేడ్ యూనియన్లను అనుమతించక పోవడము వలన గత టిఆర్ఎస్ పాలన కంటే కాంగ్రేస్ పాలనలో పనిభారాలు పెంచడం,కార్మికులను వేధించడం పెరగడం శోచనీయమన్నారు. వెంటనే ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి విధి విధానాలను రూపొందించడానికి కమిటీ వేయాలి.ఆ కమిటీలో యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించాలి.త్వరిత గతిన రిపోర్ట్ ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలి.అపాయింటేడ్ డే ప్రకటించాలి, 2017 వేతన సవరణకు సంభందించి అలవెన్సులను 100% పెంచాలి, 2017 వేతన సవరణకు సంభందించిన అరియర్స్ లెక్కలు చేసి ప్రతి కార్మికులకు వివరాలు తెలుపాలి.ఆ అరియర్స్ రిటైర్ మెంట్ సమయంలో కాకుండ 5 సంవత్సరాల కాలపరిమితికి వడ్డితో సహా చెల్లించే విధంగా బాండ్లు ఇవ్వాలి, 2019 జులై నుండి 2024జులై వరకు అమలు చేసిన 11 %ణూ% ల 78 నెలల అరియర్స్ డబ్బులు చెల్లించాలి ,2019 సమ్మె కాలంలో అక్రమంగా పెట్టిన పోలీస్ కేసులను ఎత్తి వేయాలి , టిక్కెట్ తీసుకునే భాద్యత ప్రయాణికులదే అమలు చేస్తూ సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలి, చనిపోయిన, మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు రెగ్యులర్ ఉద్యోగాలు ఇవ్వాలి.ప్రస్తుతం కన్సాలిడేట్ పేమెంట్ పైన పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలి.విద్యుత్ బస్సుల పథకంలో మార్పులు చేసి ఆర్టీసీలే కొనుగోలు చేసినచో సబ్సీడీ ఆర్టీసీకీ ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపాలి, కేంద్రం పైన వత్తిడి చేయాలి. హైకోర్టు ఆదేశాలను అమలు చేస్తూ ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి ఆర్టీసీలో ప్రభుత్వం అనుమతించిన రెగ్యులర్ నియామాకాలు చేపట్టాలి కార్మికుల పైన పనిభారాలు తగ్గించాలి. మహాలక్ష్మి పథకం వలన కండక్టర్లు వారికి తెలియకుండానే చిన్న చిన్న ఆరోపనలకు ఉద్యోగాలు కోల్పోయిన వారికి న్యాయం చేయాలి. బ్రీత్ ఎనలైజర్ మిషిన్ల లోపాల వలన అసలు త్రాగే అలవాటు లేని వారికి 200%ఎశ్రీ% రావడం ఆ తర్వాత పోలీస్ స్టేషన్ లో '0'%ఎశ్రీ% వచ్చిన కేసులలో కూడ రిమూవల్ చేయడమే కాకుండ 3%తీఒ% అప్పిల్ కూడ ఇవ్వని కేసులను సమీక్షించి న్యాయం చేయాలి . ప్రయివేట్ ఏజెన్సీల ద్వార ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ల,కండక్టర్ల నియామాకాలను ఆపాలి.రెగ్యులర్ ప్రాతిపధికన నియామాకాలు చేపట్టాలి జూన్ 2022 నుండి రిటైర్ అయిన కార్మికులకు లీవ్ ఎన్ క్యాష్ మెంట్ డబ్బులు చెల్లించాలి.మరియు 2017 వేతన సవరణ డబ్బులు చెల్లించాలి తక్షనమే ఆర్టీసీ యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చించి కార్మిక సమస్యలను పరిష్కరించాలని స్టాఫ్%డ%వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుంది ప్రభుత్వం స్పదించనిచో గతంలో వాయిదా వేసిన ఇందిరా పార్క్ వద్ద సామూహీక నిరాహార దీక్ష కార్య క్రమాన్ని ప్రకటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆహ్వానం. ..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బీసీ కుల సంఘాల జేఏసీ కేంద్ర కార్యాలయంలొ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేసి రాష్ట్రంలో ప్రభుత్వం అమలు పరుస్తున్న 42% బీసీ రిజర్వేషన్ గురించి చర్చించి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ ఆచారి కొంతమంది బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు ఆగస్టు 7న గోవాలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ కు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వాన పత్రిక అందజేయడం అయినది. మేడోజు శంకరాచారి పాల్గొన్నారు.




### ప్రగతి నగర్ కాలనీలో వైభవంగా బోనాల పండుగ ఉత్సవాలు...



కూకట్ పల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ ప్రగతి నగర్ కాలనీలో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఇతర పార్టీలకు చెందిన నాయకులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ తిరుపతిరావు, జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ప్రేమ్, బాబురావు వైస్ ప్రెసిడెంట్, రాము క్యాషియర్, కాలనీ పెద్దలు లక్ష్మీనారాయణ, మాజీ ప్రెసిడెంట్ గణపతి, వెంకటేశ్వర్లు, కనకా రెడ్డి, సింహాచలం, ముత్తయ్య, శ్రీనివాసులు, శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, వెంకటకృష్ణ, భీమారావు, సాయికుమార్, సత్తయ్య, ప్రభాకర్ రావు, భాస్కర్, తులసీదాస్, పంతులు నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON-BLE PRINCIPAL DISTRICT JUDGE, R.R.DISTRICT: AT L.B. NAGAR
G.W.O.P. NO. 42 OF 2025
BETWEEN:
Master Golconda Ashrith & Others ...Petitioners
And
All Concerned ... Respondent
NOTICE
To
All Concerned
(Defendant)
Please take notice that the above named petitioners filed the above O.P. for appointing as Guardian to the minor petitioners and the same is posted on 21-08-2025 for appearance. So any body is having any interest or objections in whatsoever manner in the above suit are hereby requested to appear in person or through Advocate before the Hon'ble Court on 21-08-2025 at 10:30 a.m. failing which the matter will be decided on merits.
(BY ORDER OF THE COURT)
DATE: 22-07-2025
HYDERABAD
B. PANDU RANGA REDDY,
G. Narender reddy
Advocate
Flat No. 402, Sai Bhavana Heights, Bandlaguda Road, Nagole, Hyderabad - 68,
Ph: 9440496521

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA**
**E.P.No. 16 OF 2025**
**IN**
**O.S. No. 567 OF 2021**
BETWEEN:-
**V.Srilatha ...Decree Holder**
**AND**
**Akula Purushotham & others**
**... Judgment Debtors**
To
1. Akula Purushotham S/o Late A. Mallesham
2. Akula Gyaneshwar S/o A. Mallesham,
3. Akula Janardhan S/o Late Mallesham
1 to 3 are represented by their GPA Holder Sarangu Subash S/o babaiah, Aged a,bout: 62 years, 0cc: Business, Rio Plot No.57, Daba Garden, Kapra, Daba Garden, ECIL Post, Hyderabad.
4.V. Muthaiah S/o Chittari
5.V. Narasimhulu S/o Chittari,
6.V. Chittari S/o Anjaiah,
7.Ramulamma W/o Anjaiah,
8.V. Shankaraiah S/o Anjaiah,
9.V. Kishan S/o Anjaiah
4 to 9 are represented by their GPA Holders, G. Sudhakar S/o Ananthaiah, Aged about: 47 years, 0cc: Business, R/o H.No.1-7-91/1, South Kamalanagar, ECIL Post, Hyderabad - 062
**...Judgement debtors 1 to 9**
Please take notice that the above E.P. is filed by the Decree holder against you for execution of Decree and 'Judgment in O.S. No. 567 of 2021 and the same is posted for your appearance on **01-08-2025**, kindly make it convenient to appear either in person or through an advocate in the above said court at 10:30 a.m. on the above said date, as otherwise the matter will be decided in your absence.
**//By Order of Court//**
**T. NARSIMHA REDDY, ADVOCATE**
**H.No.42-593/2/1, Plot No.1 Part, Road No. 3, Green Hills Colony, Moula-ali, Hyderabad - 500040**

సూర్య
www.suryaa.com
మంగళవారం
22 జూలై 2025

# తెలంగాణలో సృజనాత్మక రంగానికి నూతన ఒరవడి

## కళారాజ్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో 7వ టీఎస్‌ఎఫ్‌ఏ అవార్డుల మహోత్సవం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కళారాజ్ మీడియా %డ% ఎంటర్‌టైన్‌మెంట్ మరియు %ూ×+% డెవలప్‌మెంట్ సంయుక్తంగా నిర్వహించిన టీఎస్‌ఎఫ్‌ఏ %-% ది సోషల్ మీడియా %డ% ఫిల్మ్ అవార్డ్స్ 2025 యొక్క 7వ ఎడిషన్, హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మకమైన టీ -హబ్ 2.0 వేదికగా ఘనంగా జరిగింది. డిజిటల్ మీడియా మరియు సినీరంగాల అనుబంధాన్ని జరుపుకుంటూ, ఈ అవార్డు వేడుక 150కు పైగా ప్రముఖ ఇన్‌ఫ్లుయెన్సర్లు, ఫిల్మ్‌మేకర్లు, స్పాన్సర్లు మరియు సృజనాత్మకతను ఆదరించే అతిథుల సమక్షంలో అద్భుతంగా కొనసాగింది. శ్రీనివాస్ మర్రి, కళారాజ్ మీడియా వ్యవస్థాపకుడు మాట్లాడుతూ ఎలా తెలంగాణ రైజింగ్ 2047 దృష్టికోణంతో కంటెంట్ క్రియేటర్లను ప్రోత్సహిస్తుందో వివరించారు. అద్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర కేబినెట్ మంత్రి మాట్లాడుతూ, కళారాజ్ చేస్తున్న ఈ అరుదైన ప్రయత్నానికి ప్రభుత్వ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. మొహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్, ఏఐజీ చైర్మన్, ఈ వేడుకను "ప్రపంచ సృజనాత్మకతకు ప్రతీక"గా అభివర్ణించారు. ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్, ఎంఎల్సీ అద్దంకి దయాకర్, టీజీఎండీసీ చైర్మన్ ఎరవత్రి అనిల్ కుమార్, టీ -హబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తాలుకా, ఐటీ సర్వ్ ప్రెసిడెంట్ రఘు చిట్టిమల్ల, తదితరులు కూడా అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా తుల్జా భవాని అమ్మవారి బోనాలు

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆషాడం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్ శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయం నుంచి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యుడు ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ప్రారంభించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాలు, యువకుల నృత్యాలతో ఉత్సాహంగా ఊరేగింపు సాగింది.



# లిఫ్ట్ ప్రమాదంలో గాయపడిన బాధితులను పరామర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 124 డివిజన్ లోని ఎన్టీఆర్ నగర్ వాసులు బీరంగూడ లోని స్రవంతి సిల్క్స్ షాపింగ్ మాల్ లో పనికి వెళ్లగా దుకాణంలోని లిఫ్ట్ ప్రమధానికి గురై జబీనా సుల్తానా, హీనా, చంద్రకళ, మెహ్మూదా, జుబేదాకు ఫ్రాక్చర్ అవ్వగా పింకికి శస్త్రచికిత్స జరిగింది. యశోద, యస్మీన్, లతలలు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సోమవారం బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. అనంతరం వారికి కావాల్సిన నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, కళ్యాణ్, రాజు, ఫజల్, బాలస్వామి, చంద్రశేఖర్, రహీం, కటిక రవి, ప్రీతి, లక్ష్మి, సుల్తానా బేగం, ఆఫ్రిన్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గౌలిగూడలోని శ్రీమహంకాళి అమ్మవారి బోనాల్లో భక్తులను ఎంతో ఆకట్టుకున్న మెట్టుపల్లి రమేష్ ఆర్కెస్ట్రా కార్యక్రమాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గౌలిగూడలోని శ్రీమహంకాళి మాతేశ్వరి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కైలాష్ ,కార్యదర్శి శివచంద్రల ఆధ్వర్యంలో సోమవారం మెట్టుపల్లి రమేష్ ఆర్కెస్ట్రా కార్యక్రమాలు భక్తులను ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాలు రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆధ్వర్యంలో అభ్యుదయ కళారంజనీ బృందంచే జానపద ఆర్కెస్ట్రా మెట్టుపల్లి రమేష్ నేతృత్వంలో అతి వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాకారులు అన్ని మల్లె అనిల్‌కుమార్ జవాజీప్రవీణ్ డప్పు కొమురయ్య,కీ బోర్డ్ చంటి, ఉద్రసీన్,నరేష్ ప్యాడ్ సింగర్,శ్రీకాంత్,రాజు సింగర్ రామ సింగర్ సౌజన్య,డాన్సర్ కావ్య,డాన్సర్ సంధ్య,డాన్సర్‌లచే భక్తిగీతాలు,జానపద కార్యక్రమాలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మెట్టుపల్లి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆదేశాలమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని,ఉత్సవ కమిటీ చైర్మన్ కైలాష్ ముదిరాజ్,శివచంద్రల సంయుక్త పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. చివరగా కళాకారులందరిని ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేకంగా ఘనంగా సత్కరించి, అభినందించారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీలో వైభవంగా బోనాల పండుగ సంబురాలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆషాడ మాస బోనాల ఉత్సవాలలో భాగంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో బోనాల పండగ సంబురాలు వైభవంగా జరిగాయి. కాలనీ వాసులు ఆదివారం ఉదయం నుంచే కాలనీలోని శ్రీ పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాలకు బారులు తీరి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఉత్సవాలలో పాల్గొని అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు పి. కృష్ణ ఆధ్వర్యంలో కాలనీ నాయకులు అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి. కృష్ణ, గౌరవ అధ్యక్షులు నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి యం. లక్ష్మణచారి, ఉపాధ్యక్షులు మొగుతల రాజుగౌడ్, ఉపాధ్యక్షులు కొర్ర శంకర్ నాయక్, ట్రెజరర్ బొమ్మరాజు శ్రీనివాస్, వర్కింగ్‌ప్రసిడెంట్ మెరుగు వెంకటేశ్, జాయింట్ సెక్రటరీ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాస మహేష్ తదితరులు ఉన్నారు.



# 26న డ్రీమ్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ ప్రదానం

## హాజరు కానున్న గోవా గవర్నర్, సీఎంలు



హిమాయత్ నగర్ : పలు రంగాల్లో నిష్టాతులైన వారిని గుర్తించి డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ్స్ అందజేయడం అభినందనీయం అని కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి అన్నారు. సోమవారం బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి డ్రీమ్ అచీవ్మెంట్ అవార్డ్స్-25 గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం రాయల్ సక్సెస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ డైరెక్టర్ హారిక, ఇంటర్నేషనల్ చీఫ్ దిలీప్ లు మాట్లాడారు. ఈనెల 26న గోవా లోని గ్రాండెర్ డి సంచిలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, సీఎం ప్రమోద్ సావాంత్, తదితరులు పాల్గొంటారని తెలిపారు. ప్రతి ఏటా పలు రంగాలలో విశేష సేవలు అందించిన వారికి, అలాగే సామాజిక సేవ అందిస్తున్న వారికి డాక్టరేట్ పేరుతో వారిని సత్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, డాక్టర్ ఎస్ అబ్రహం , లావణ్య,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెస్‌క్రీడలో అత్యుత్త మప్రతిభ కనబరుస్తున్న చిన్నారి రిషి

## అమ్మవారి ఫలహార బండికి ప్రత్యేక పూజలు నిర్వహించిన




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఇంటర్నేషన్ చెస్ డే వేడుకల్లో జూబ్లీహిల్స్ లోని ఏకాగ్ర చెస్ అకాడమీలో ఆదివారం ఘ నంగా నిర్వహించారు. ఏకాగ్ర చెస్ క్రీడాకారులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఏకాగ్ర చెస్ అకాడమీ చిన్నారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో టాప్ ర్యాంకింగ్లో నిలిచారని, అత్యంత పిన్న వయస్కుడిగా మూడున్నర సంవత్సరాల రిషి చెస్ లో తన సత్తా చాటుతున్నాడని అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు తెలిపారు. రిషి చెస్ ఆడుతూ ఆకట్టుకుంటున్న శైలిని అభినందించారు.చెస్ తో ఆత్మవిశ్వాసం, జ్ఞాపకశక్తి, మేథోశక్తి పెరుగుతుందని అన్నారు

## బి.జె.పి.గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు దన్నారం నరహరి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని మంగళ్‌హాట్ డివిజన్‌లోని సీతారాంపేట్‌లోగల శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో మాతా రాణి ఫలహార బండ్లకు బి.జె.పి. గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు దన్నారం నరహరి విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాతా రాణి ఫలహార బండికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అందరికి బోనాల పండుగ శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారి కృపా కటాక్షాలు ఎల్లవేళల ప్రజలపై ఉండాలి : డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణాలో అమ్మవార్ల ఫలహారం బండ్లు యువతలో ఆత్మగౌరవాని, ఐక్యతను, భక్తి శ్రద్ధలను పెంపొందిస్తాయి అని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. బోనాల పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం పలు డివిజన్ లలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపులో ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఉత్సవాలు, జాతరలు మన సంస్కృతికి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయియన్నారు. నేటి తరం యువతకు వీటి గురించి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఉరేగింపులో కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డీజే పాటలతో, డప్పుల వాయిద్యాల ఎంతగానో చూపరులను ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు, యువకుల ఎంతో ఉత్సాహంగా వెంట రాగా ఊరేగింపులు ఎంతో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బేగంపేట శ్రీనివాస్ రెడ్డి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, సాయి, కలికోట శంకర్, బాలరాజ్, శ్రవణ్, మల్లేష్ యాదవ్, ఎల్లేష్ యాదవ్, నరసింహ యాదవ్, కుమార్ యాదవ్, సప్పిడి భాస్కర్, రమాదేవి, గంధం చంద్రశేఖర్, అరుణ్ గౌడ్, బాకీ, రాకేష్, పర్వేజ్, అనిల్ యాదవ్ బత్తుల, శ్రీ జై భవాని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ బండారి నవీన్ గౌడ్, యాదవ సంఘం సభ్యులు, ఉదయ్ మిత్రమండలి, అంజి రెడ్డి, రవి ముదిరాజ్, పుష్ప రాజ్, మైకేల్, శ్రీధర్ గౌడ్, రాము గౌడ్, శంకర్, రామేశ్వర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాట్య గురువు - సురభి శిష్యుల ప్రతిభ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ సురభి అకాడమీ ఆఫ్ పెర్ఫార్మింగ్ డాక్టర్ సురభి లక్ష్మీ శారద గురువుగారి ఆధ్వర్యంలో శిష్యులు భరతనాట్య కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఆ శ్రీరామచంద్రుని పైన శ్రీకృష్ణుని పైన గణపతి పైన శివుని పైన ప్రదర్శించటం జరిగింది సబికులందరూ వారి వృక్షానికి మంత్రులై వారిని సర్టిఫికెట్లతోను సత్కరించడం జరిగింది. మరిన్ని కార్యక్రమాలు ఇలాంటివి జరగాలని మళ్లీ మళ్లీ ఆహ్వానం పంపుతామని చెప్పటం కూడా జరిగింది ఈ కార్యక్రమంలో శాస్త్రి గారు మరియు ఆర్ఎస్ఎస్ కమిటీ అధ్యక్షులు ఇక దేవాలయం కమిటీ శైలేందర్ శుక్లా గారు అందరూ కూడా వీరిని సత్కరించి ఆశీర్వదించి ప్రత్యేక దర్శనాన్ని ఆయోధ్య రాముని యొక్క ప్రత్యేక దర్శనాన్ని అందరి చేత చేయించడం జరిగింది. మళ్లీ అకాడమీని ఆహ్వానిస్తామని ఆ విధంగా రాముని సేవ చేసుకోవచ్చని ప్రతి ఒక్క కళాకారుని పేరుగా పేరుపేరునా అభినందించి డాక్టర్ సురభి లక్ష్మీ సారమైన సత్కరించడం జరిగింది ఆశీర్వదించి ఆ రాముని యొక్క కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 36 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించి డిండిలోని మొదటి సెంటర్ 10 తరగతి పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాసిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ఎన్ విలేజ్ కన్వెన్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను స్మరించుకొని ఒకరికొకరు జోకులు వేసుకొని అప్పటి తీరు ఆటపాటలను గుర్తు చేసుకుంటూ నృత్యాలు చేస్తూ అందరూ ఒకే చోట కలుసుకొని కలయికను స్మరించుకున్నారు . పూర్వ విద్యార్థులు అందరూ కలిసి జ్ఞాపకం గా ఉండే విధంగా పేద విద్యార్థులకు చేయూతనివ్వడంతోపాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అందరూ కలిసికట్టుగా అనుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలకుర్తి మల్లేష్, వీర బొమ్మ రామ్మోహన్, క్రాంతి కుమార్ ,బిక్కుమాండ్ల పరమేశ్వర్, ఆలంపల్లి శ్రీనివాసులు ,కాసం శ్రీను, క్రాంతి కుమార్ ,మన్సూర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, రమేష్, సుల్తాన్ ,ముజాహిద్ ఖాన్, నారయ్య ,బాలయ్య ,పద్మ రేఖ, అనురాధ ,ఉమాదేవి, అరుణ్ జ్యోతి ,విజయలక్ష్మి, రాణమ్మ తదితరులున్నారు.

# ఘనంగా సబ్జిమండిలో 103వ బోనాల మహోత్సవం





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కార్వాన్ నియోజకవర్గంలోని సబ్జిమండిలో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ మాత మహంకాళి ఆలయాల ఉమ్మడి ఆధ్వర్యంలో 103వ వార్షిక బోనాల మహోత్సవం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, జానపద కళల మధ్య విభిన్నంగా నిర్వహించారు. ఆషాఢ మాసం చివరి ఆదివారం సందర్భంగా 14 బస్తీల వాసులు కమిటీగా ఏర్పడి అమ్మవారికి భక్తి సమర్పణగా బోనాలను సమర్పించటం ఓ పాతాచారంగా కొనసాగుతోంది. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దొర్తుల శ్రీనివాస్ వివరించగా, మహంకాళి ఆలయం నుండి మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి, నటరాజ్ నగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయంలో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఏనుగు అంబారీపై అమ్మవారి ఘటాన్ని భక్తి శ్రద్ధలతో అలంకరించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. జానపద కళాకారుల నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాల మధ్య చిన్నా పెద్దలు సంప్రదాయ వేషధారణతో పాల్గొనగా, ఊరేగింపు కన్నులపండువగా మారింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కోశాధికారి దేశబోయిన గోపాల్, సభ్యులు కట్ట రాజయ్య, గూడబోయిన శివరత్నం, జలగరి వేణు, కట్ట శివరాజ్, బుర్ర వేణు కుమార్, కట్ట నర్సింగరావు, ఆవుశెట్టి శ్యాంసుందర్, గుడుమని అశోక్ కుమార్, గాండ్ల నిరంజన్ బాబు, ప్యాట నందకిషోర్ తదితరులు ప్రముఖ పాత్ర వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో మహోత్సవం విశేషంగా కనిపించింది.

# పిఎసి చైర్మన్ గాంధీ, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిలకు బోనాల శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని బోనాల జాతర శుభాకాంక్షలు తెలుపుతూ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఎమ్మెల్యే గాంధీ నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీకాంత్, స్థానిక నాయకులు శ్రీనివాస్, సంజీవరెడ్డి, రాజు యాదవ్, శ్రీధర్ రావు, లక్ష్మయ్య, మల్లయ్య తదితరులు ఎంపీని కలిసి అభినందనలు తెలిపారు.

# హైదరాబాద్‌లో క్యారట్‌లేన్ నూతన షోరూం ప్రారంభం.. వజ్రాలపై 30% రాయితీ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రముఖ ఆభరణాల బ్రాండ్ క్యారట్‌లేన్, హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో తన సరికొత్త స్టోర్‌ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఇది 329వ స్టోర్ కాగా, హైదరాబాద్‌లో 19వది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి క్యారట్‌లేన్ రీజినల్ మేనేజర్ నవదీప్ ముఖ్య అతిథిగా విచ్చేసి, తమ వ్యాపార భాగస్వాములు మల్లికార్జున్, సీతారామ్‌లతో కలిసి స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా, క్యారట్‌లేన్ వజ్రాభరణాలపై 30 శాతం భారీ రాయితీని ప్రకటించింది. ఈ ప్రత్యేక ఆఫర్ జులై 31వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. నాణ్యమైన వజ్రాలను సరసమైన ధరల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని క్యారట్‌లేన్ తెలియజేసింది.

బోనాలు సందర్భంగా జూబ్లీహిల్స్ లో పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు, మాజీ చైర్మన్, వక్త రావుల శ్రీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటగిరిలో నిర్వహించిన వేడుకల్లో శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



# సీసీ రోడ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ దర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ధర్మపురి కాలనీలో 15 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి కాలనీ సభ్యుల సమక్షంలో సీసీ రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నేను కూడా ఈ కాలనీవాసినే, గతంలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను నేను కూడా అనుభవించాను. ఎన్నో సంవత్సరాలుగా వరద సమస్యలు, గుంతలతో నిండిన రోడ్ల సమస్యలను అధికారులు, కాలనీ సభ్యులతో చర్చించి ఒక్కొక్కటిగా పరిష్కరించాను. నా హయాంలో కాలనీలోని 100% రోడ్ల సమస్య మరియు వరద సమస్యలు పరిష్కరించడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఇన్ని రోజులు సహనంతో నాకు తోడ్పాటు అందించిన కాలనీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.కాలనీ ప్రజలు ఎవరు కూడా రోడ్లపై, ఓపెన్ ప్లాట్ లలో చెత్త వేయరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జి.ఎస్. రాజు, పి.రామ, పివిఎన్ మూర్తి, ఎన్.సూర్యనారాయణ, శంకర్, స్వర్ణలత, సురేష్, జగన్ మోహన్ రెడ్డి, శివ, నాగరాజు, సురేష్ చారి, పి. వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,అమీర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా తెలంగాణ బోనాలు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 : సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా తెలంగాణ బోనాలు నిలుస్తాయని మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి అన్నారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 'తెలంగాణ బోనాల జాతర ' పేరిట బోనాల వేడుకలను రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సముద్రాల వేణుగోపాల చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత సన్మార్గంలో నడవాలంటే కళలు దోహదపడతాయన్నారు. సాంప్రదాయ నృత్యలు చేయడం వల్ల మానసిక, శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే కళా రంగంలో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా నృత్య గురువులు బసవరాజు వంశీ ప్రతాప్ గౌడ్ కిరణ్ కుమార్, మనోహర్ , విజయలక్ష్మి, లక్ష్మి, శివజ్యోతి లక్ష్మీ శ్రీ నాయుడు, పౌర్ణిమ, సంగీత గురువులు భారతి, నవ్య పద్మావతిని ఘనంగా సన్మానించారు. భారత్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ లయన్ రమణా రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ నటి రాగిణి, మేము సైతం యువసేన ఫౌండర్ చకిలం స్వప్న పాల్గొన్నారు . కార్యక్రమాన్ని లయన్ లలితారావు సమన్వయం చేశారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# విద్యార్థి దశ నుంచే పిల్లలకు సంస్కృతిని తెలియజేయాలి

## అనుష్క భరతనాట్య అరంగేట్ర ప్రదర్శనలో ఐపీఎస్ అధికారి ఎం . రమేష్







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21: విద్యార్థి దశ నుంచే పిల్లలకు సాంస్కృతి, సాంప్రదాయ నృత్యలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ప్రొవిజనింగ్ అండ్ లాజిస్టిక్స్, (ఐపీఎస్)ఎం. రమేష్ అన్నారు. భరతనాట్య నృత్య కళాకారిణి ప్రముఖ నాట్య గురువు ఆచార్య ప్రమోద్ రెడ్డి శిష్యురాలు, చెరుకు గోవర్ధన్ రెడ్డి, చెరుకు అంజలి కుమార్తె చెరుకు అనుష్క భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా (ఐపీఎస్) ఎం. రమేష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుష్క చిన్నతనం నుంచే భరతనాట్యంపై మక్కువ పెంచుకొని నాట్య గురువు ఆచార్య ప్రమోద్ రెడ్డి మార్గదర్శకత్వంలో భరతనాట్యంలో ప్రావీణ్యం పొంది తన కళా ప్రయాణం ప్రారంభించిందన్నారు . బాల్యంలో మొదలైన ఆసక్తి క్రమంగా అభిరుచిగా మరిందని తెలిపారు. సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తూ.. కఠినమైన శిక్షణను ఆచరిస్తుందని పేర్కొన్నారు. అనుష్క తెలంగాణ పుణ్యక్షేత్రాలతో పాటు వివిధ రాష్ట్రాలలో తన ప్రదర్శనలు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ భాష సాంస్కృతి శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ, డాక్టర్ అనుపమ కైలాష్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు అనుష్క ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## కార్వాన్ చౌరస్తాలోని శ్రీదర్బార్ మైసమ్మ అమ్మవారి రంగం -భవిష్యవాణిని తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ చౌరస్తాలోని చారిత్రాత్మకమైన శ్రీ దర్బార్ మైసమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ బోనాల ఉత్సవాల్లో కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి,మల్కాజిగిరి ఎం.పి. ఈటెల రాజేందర్ తదితర ముఖ్య అతిథులు విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం అమ్మవారి ఆలయ ప్రాంగణంవద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గావు,బలిగంప,రంగం,భవిష్యవాణి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సుశీలమ్మ ప్రత్యేకంగా రంగం ఏక్కి,భవిష్యవాణిని భక్తులకు వినిపించారు. రంగం కార్యక్రమం ఎంతో ఉత్కంఠంగా కొనసాగింది. ఈ సందర్భంగా రంగం ఏక్కిన సుశీలమ్మ భవిష్యవాణిని వినిపిస్తూ.....భక్తులందరిని తాను చల్లగా చూస్తాను.....ఐదు వారాలపాటు సాకా సమర్పించి,బెల్లం -పుట్నంను ప్రసాదంగా సమర్పించాలని,మహిళ భక్తులందరు తప్పని సరిగ్గా పసుపు పచ్చ రంగులోనే తనకు సమర్పించాలని భవిష్యవాణిని వినిపించిన సుశీలమ్మ పలికారు. అందుకు ఆలయ కమిటీవారు తప్పకుండా మీ ఆదేశాలను మీ భక్తులందరు పాటించి, ఐదు వారాలపాటు మీకు సాకా, బెల్లం, పుట్నాలనం సమర్పిస్తామని భవిష్యవాణిని వినిపించిన సుశీలమ్మ అమ్మవారికి వివరించారు. అమ్మవారి భవిష్యవాణిని వినేందుకు స్థానికులేగాన, గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాలనుంచికూడ పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ సంఖ్యలో పోలీసు అధికారులు పోలీసు బలగాలను రంగంలోకి దింపారు

## మహంకాళి అమ్మవారి దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో బి.జె.పి.నేత దన్నారం నరహరిని సత్కరించిన మున్నూరు కాపు సంఘ నేతలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బోనాల ఉత్సవాల్లో భాగంగా పురానాపూల్ టు మంగళ్‌హాట్ ప్రధాన రోడ్డు శివానంద్ హోటల్ సమీపంలోగల చారిత్రాత్మకమైన శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో మంగళ్‌హాట్ డివిజన్‌కు చెందిన బి.జె.పి. గొల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు దన్నారం నరహరి ఆలయానికి విచ్చేసి,అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీవారు దన్నారం నరహరిని శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా సైకిల్ ఫర్ ఎ కాజ్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సామాజిక అభివృద్ధి బాధ్యతపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని రాడిసన్ బ్లూ ప్లాజా హైదరాబాద్‌లో "సైకిల్ ఫర్ ఎ కాజ్"ను విజయవంతంగా నిర్వహించింది. రాడిసన్ హోటల్ గ్రూప్ సౌత్ ఆసియా చేపట్టిన ఈ ఈవెంట్‌లో 120 మందికి పైగా పాల్గొన్నారు. రాడిసన్ పీపుల్ ఫౌండేషన్ ద్వారా స్థానిక అభివృద్ధికి, అవగాహనకు మద్దతు ఇవ్వడం దీని ముఖ్య ఉద్దేశ్యం. ఇందులో హోటల్ సిబ్బంది, అతిథులు, ఇతర సైక్లిస్ట్ లు రైడ్ ఫర్ హోప్ (3 కి.మీ), రైడ్ ఫర్ చేంజ్ (6 కి.మీ), రైడ్ ఫర్ ఇంపాక్ట్ (50 కి.మీ) అనే మూడు విభాగాల్లో పోటీ పడ్డారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా రాడిసన్ బ్లూ ప్లాజా హోటల్ జనరల్ మేనేజర్ సందీప్ జోషి మాట్లాడుతూ "ఈ సైక్లోథాన్ కేవలం సైక్లింగ్ మాత్రమే కాదు, సమాజం లో నిజమైన మార్పును తీసుకురావడం. అందరి భాగస్వామ్యం చూసి చాలా సంతోషంగా ఉంది" అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన నిధులు రాడిసన్ పీపుల్ ఫౌండేషన్‌కు వెళ్తాయి. ఈ నిధులను ఆతిథ్య రంగంలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలకు, రాడిసన్ ఉద్యోగులు, వారి కుటుంబాలకు సహాయం చేయడానికి ఉపయోగిస్తారు. హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా 60కి పైగా నగరాల్లో ఈ కార్యక్రమం జరుగుతోంది.

## గోల్కొండలోని శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభు పూజారి కుటుంబ సభ్యులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని గొలొకండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీ మహంకాళి -శ్రీ జగదాంబిక అమ్మవారి ఆలయంలో బి.జె.పి.



ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యాలయ సహా కార్యదర్శి ప్రభు పూజరి కుటుంబ సభ్యులతోకల్సి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభు పూజారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆషాడమాసంలో మొట్ట మొదటి బోనాల పూజలు శతాబ్దాలుగా గొల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక-మహంకాళి అమ్మవారికి బోనాల సమర్పణ పూజ కార్యక్రమం ఇక్కడినుంచే ప్రారంభం కావడంవల్లనే, ఇక్కడి అమ్మవారిలో ఎంతో శక్తి ఉండడంవల్లనే ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని ఆయన చెప్పారు.

## అమర్‌నగర్‌లోని శ్రీనల్ల పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బి.జె.పి.గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు దన్నారం నరహరి



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని మంగళ్‌హాట్ అమర్‌నగర్‌లోని శ్రీనల్ల పోచమ్మ దేవాలయంలో బి.జె.పి. గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు దన్నారం నరహరి కుటుంబ సమేతంగా అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డి. వంశీ,ఆలయ కమిటీ వారు ప్రత్యేకంగా దన్నారం నరహరిని శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులకు ఆయన ప్రత్యేకంగా బోనాల పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

# సృష్టిని ప్రతిసృష్టి చేయగల డేటా సైన్స్, కృత్రిమ మేధ

## ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): డేటా సైన్స్, కృత్రిమ మేధ ప్రపంచ వ్యాపార, వాణిజ్య రంగాల్లో నూతన ఆవిష్కరణలకు నాంది పలికాయని, విశ్లేషణా సామర్థ్యాలను తెలియచేసే డేటా సైన్స్ తో కృత్రిమ మేధ తోడైనపుడు ఆటోమేషన్ ద్వారా అద్భుతమైన ఫలితాలను అందించవచ్చని గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. వైద్యరంగం, ఆర్థిక రంగం, రిటైల్ వంటి అనేక రంగాలలో డేటా సైన్స్ మరియు కృత్రిమ మేధతో సామాజిక సవాళ్లను ఎదుర్కొంటునట్లు ఆయన అన్నారు. భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిపార్టుమెంట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ పై ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో ఒక వారం రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమాన్ని రామేశ్వర్ రావు సోమవారం 21- జులై, 2025 ప్రారంభించారు. కంపెనీలలో నూతన ఆవిష్కరణలకు సాంకేతికత సామర్థ్యం మరియు ఉత్పాదకత పెంచడానికి డేటా సైన్స్ మరియు కృత్రిమ మేధ ఉత్పత్తి అభివృద్ధి, మార్కెట్ రీసెర్చ్ కమ్యూనికేషన్ వ్యూహాలలో ఉపయోగపడతాయన్నారు. గత దశాబ్ద కాలంలో మానవ మేధస్సు ఇంకా ఇంకా ఏమి చేయాలనే తపనతో రోజురోజుకు విస్తరించడంతో టెక్నాలజీ అనూహ్యంగా పెరిగిపోయి, ఇవాళ గ్రహాలమీదనే ప్రయోగాలు చేస్తూ, సృష్టికి ప్రతిసృష్టి చేయగలిగే స్థితిలో ఉన్నామన్నారు డాక్టర్ జి. రామేశ్వర్ రావు. ఈ శిక్షణా కార్యక్రమంలో బెంగళూరు, బిలాస్ పూర్,ఢిల్లీ, పుణే, విశాఖపట్నం, గౌహతి, హైదరాబాద్ మణిపూర్, ముంబయి, డెహ్రాడూన్ తదితర ప్రదేశాల్లోని వివిధ సైన్స్ అండ్ టెక్నికల్ కార్యాలయాలు, సంస్థల్లో పనిచేస్తున్న సీనియర్ ఇంజనీర్స్, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ లు, మేనేజర్లు సిస్టం అనలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా ప్రసంగించిన చెన్నై ఈ ఓ డి ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సు చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ అభిషేక్ చింతగుంట మాట్లాడుతూ, డేటా సైన్స్ తో అణువులోని వందవ శాతాన్ని కూడా విశ్లేషణ విజువలైజేషన్ ద్వారా క్లిష్టమైన సమాచారాన్ని అర్థం చేసుకోవడానికి, భవిష్యత్తు ధోరణులను అంచనా వేసి, నిర్ణయాలను తీసుకోవడానికి తోడ్పతుందన్నారు. ఆర్టిఫిషయల్ ఇంటిలిజెన్సు ఆధారిత ఆటోమేషన్ తయారీ విద్య, వైద్య, వ్యాపార, వాణిజ్య, కార్పోరేట్ రంగాలను సులభతరం చేసిందన్నారు. ఏ.ఐ ఆధారిత రోబోట్లు క్లిష్టమైన పనులను ఖచ్చితంగా నిర్వహిస్తూ ఉత్పత్తిని పెంచుతూ, లోపాలను తగ్గిస్తున్నాయన్నారు. ఆటోమేటెడ్ డయాగ్నోస్టిక్ సాధనాలు వైద్యులకు వ్యాధులను త్వరగా, ఖచ్చితంగా గుర్తించడంలో సహకరిస్తున్నాయన్నారు. వాతావరణ మార్పు, ప్రజారోగ్య సమస్యలు, పట్టణ ప్రణాళిక వంటి అంశాలపై డేటా విశ్లేషణ ద్వారా సామాజిక సమస్యలను పరిష్కరించడంలో నూతన సాంకేతిక అభివృద్ధికి అవకాశం ఏర్పడిందన్నారు.వారం రోజుల జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో విషయ నిపుణులతో కూడిన ఫాకల్టీల ద్వారా ఏఐ ఎథిక్స్ అండ్ ప్రాక్టీసెస్, బేసిక్స్ అఫ్ న్యూరల్ నెట్ వర్క్స్ అండ్ డీప్ లర్ని%శీ%గ్, ఏఐ ఇన్ సైంటిఫిక్ రీసర్చ్- కేస్ స్టడీస్ తదితర అనేక విషయాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు కార్యక్రమ సమన్వయ కర్త, ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ సెల్ హెడ్ పి.సాయి కిషోర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి శిక్షణ నిమిత్తం వచ్చిన 24 మంది అభ్యర్థులతో పాటుగా కార్యక్రమ సహాయకులు మోహన్, సన్వేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెదడు ఆరోగ్యం నిర్లక్ష్యం చేస్తే జీవితానికే ముప్పు

- వేగంగా మారుతున్న జీవనశైలిలో... మెదడు ఆరోగ్యాన్ని మరవొద్దు!
- తొలినాళ్ల లక్షణాలే హెచ్చరికలు వెంటనే స్పందించాలి: కేర్ వైద్యులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మన శరీరాన్ని నియంత్రించే అత్యంత ముఖ్యమైన అవయవం మెదడు. ఆలోచనలు, కదలికలు, భావోద్వేగాలు, జ్ఞాపకశక్తి %-% ఇవన్నీ దీని ఆధీనంలో ఉంటాయి. అయితే, ఇతర ఆరోగ్య సమస్యలపై అందరూ శ్రద్ధ చూపుతారు కానీ మెదడు ఆరోగ్యాన్ని మాత్రం చాలామంది నిర్లక్ష్యం చేస్తారు. గంభీర సమస్య వచ్చాక మాత్రమే దీని విలువ గుర్తుకొస్తుంది. జూలై 22న ప్రతి ఏడాది జరుపుకునే వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగాలి, మెదడు సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి, మెదడు ఆరోగ్య పరీక్షలను ప్రాధాన్యతగా తీసుకోవాలని, కేర్ హాస్పిటల్స్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. ఈ సంవత్సరపు థీమ్ ు "మెదడు ఆరోగ్య సమస్యలు మరియు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు". దీని ద్వారా ప్రారంభ దశలోనే గుర్తింపు, తగిన చికిత్స, మెదడు ఆరోగ్యాన్ని నిలబెట్టే జీవనశైలిపై దృష్టిసారించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. స్ట్రోక్, ఎపిలెప్సీ, డిమెన్షియా, మల్టిపుల్ స్క్లెరోసిస్, మెదడు క్యాన్సర్ వంటి వ్యాధులు ఇప్పుడు యువతను, వృద్ధులను ఒకేలా ప్రభావితం చేస్తున్నాయి. దీని వెనుక ప్రధానంగా పెరిగిన ఒత్తిడి, కూర్చునే జీవనశైలి అవగాహన లోపమే ఉన్నాయి."మెదడు వ్యాధులు అంటే స్ట్రోక్ లేదా క్యాన్సరే అని చాలామంది అనుకుంటారు. కానీ ప్రస్తుతం అసలైన మౌన మృత్యుదూతలు ు స్ట్రెస్, మానసిక అలసట, డిజిటల్ ఓవర్‌లోడ్. ఇవి ముఖ్యంగా ఉద్యోగ జీవితం గలవారిని వేధిస్తున్నాయి. ఫోకస్ లోపం, చిరాకు, నిద్రలేమి, మరిచిపోవడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇవి చిన్న విషయాలు కాదు, ఇవే హెచ్చరికలు. మెదడు ఆరోగ్యం ఒక ఎంపిక కాదు, అది తప్పనిసరి," అని కేర్ హాస్పిటల్స్, సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ కైలాస్ మిర్చే తెలిపారు. ఆధునిక ఉద్యోగాల మానసిక ఒత్తిడికి గురయ్యే వాతావరణం, నిరంతరంగా స్క్రీన్‌లను చూడటం, మానసిక విశ్రాంతి లేకపోవడం మెదడును చెడు దిశలో మలుస్తున్నాయి. "30 ఏళ్లలోపువారిలోనూ మెదడు సంబంధిత సమస్యలు వస్తున్నాయి. కారణం జీవనశైలి, ఒత్తిడి. మంచి మెదడు ఆరోగ్యం అంటే కేవలం వ్యాధుల లేని స్థితి కాదు. దైనందిన జీవితంలో మనసుగా, భావోద్వేగంగా, మేధస్వరూపంగా ఆరోగ్యంగా ఉండడమే" అని డాక్టర్ కైలాస్ మిర్చే చెప్పారు.సాధారణంగా మెదడుకు మేలు చేసే అలవాట్లలో ప్రతి రోజు




7%-%8 గంటల నాణ్యమైన నిద్రపోవడం, బీ-విటమిన్లు, ఓమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం ముఖ్యమైనవి. అలాగే, ధ్యానం లేదా మైండ్‌ఫుల్‌నెస్ వంటి విధానాల ద్వారా ఒత్తిడిని నియంత్రించడం, స్క్రీన్ టైంకు గడులు విధించడం, డిజిటల్ విరామాలు తీసుకోవడం వంటి డిజిటల్ హైజీన్‌ను పాటించడం కూడా మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి."టెక్నాలజీ మనకు సాధనం మాత్రమే. అది మన విశ్రాంతికి, అనుబంధానికి ప్రత్యామ్నాయం కాదు. బ్రెయిన్ టెస్టులు, కాగ్నిటివ్ యాప్స్ మంచి పద్ధతులు అయినా, ఎక్కువగా స్క్రీన్ చూసే అలవాటు ఫోకస్‌ను దెబ్బతీస్తోంది," అని డాక్టర్ కైలాస్ హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చిన్నపిల్లల స్క్రీన్ టైం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రాథమిక దశలోనే మెదడు అభివృద్ధి జరుగుతుంది. ఈ దశలో స్క్రీన్ ఎక్కువగా చూసినట్లయితే, పిల్లల్లో భావోద్వేగ నియంత్రణ, దృష్టి వ్యవధి, మాట్లాడే నైపుణ్యాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుంది."మెదడుకు మంచి ఆహారం తీసుకోవాలి. వాల్నట్స్, ఫ్యాటీ ఫిష్, బెర్రీస్, ఆకుకూరలు వంటి ఆహార పదార్థాలు మెదడుకు బాగా సహాయపడతాయి. ఇవి జ్ఞాపకశక్తి, మూడ్, లెర్నింగ్ కెపాసిటీకి చాలా అవసరం. మెదడు మంచి పనితీరు చూపాలంటే మంచి ఆహారం ఎంతో అవసరం" అని డాక్టర్ కైలాస్ సూచించారు.న్యూరో సైన్స్ విభాగంలో అత్యాధునిక సదుపాయాలు, స్ట్రోక్ రెస్పాన్స్ టీమ్‌లు, ఎపిలెప్సీ మానిటరింగ్, న్యూరో రిహాబిలిటేషన్, నిపుణులచే నిర్వహించబడే శస్త్రచికిత్సలతో కేర్ హాస్పిటల్స్ ముందుంది.ఈ వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా, కేర్ హాస్పిటల్స్, ప్రతి ఒక్కరినీ %-% త్వరితంగా ఆలోచించండి, స్పష్టంగా ఆలోచించండి, మెదడును కాపాడుకోండి అని కోరుతోంది

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని హనుమాన్ టెక్డీ, రాంకోఠి,ఎస్పీ చర్చ్,కోఠి, బడిచౌడి,రాయల్ టాకీస్ పలు ప్రాంతాల్లో అమ్మవారి ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పి. అర్జున్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహార బండికి ,మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా,సంతోష్ గుప్తాలు పాల్గొని ఫలహార బండికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.



# పోస్టు పట్టభద్ర విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్న ఐబిఎం గ్లోబల్ ప్రవేశ పరీక్ష ప్రారంభం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో పోస్టు పట్టభద్ర స్థాయిలో ప్రవేశానికి గాను ఐబిఎం సంస్థ వినూత్నంగా రూపొందించిన గ్లోబల్ ప్రవేశ పరీక్షను ప్రారంభించినట్టు ప్రకటించగా, బెంగళూరులోని ఎస్-వియాసా డీమ్డ్-టు-బి విశ్వవిద్యాలయం ఈ పరీక్షను స్వీకరించిన తొలి విద్యాసంస్థగా గుర్తింపు పొందింది. ఈ పరీక్ష ద్వారా ఎంపికయ్యే విద్యార్థులు ఐబిఎం ప్రత్యేకంగా రూపొందించిన పరిశ్రమ ఆధారిత శిక్షణా పథకాలలో శిక్షణ పొందుతారు. ముఖ్యంగా ఎంసీఏ, ఎంఎస్సీ కంప్యూటర్ శాస్త్రం, ఎంబీఏ కోర్సులకు సంబంధించి విద్యార్థులు కేవలం పుస్తక విద్యతోనే కాకుండా ప్రత్యక్ష పరిశ్రమలలో ఎదురయ్యే సవాళ్లకు తగిన పరిష్కారాలను కనుగొనగలగే నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేలా ప్రణాళిక రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు క్లౌడ్ ఆధారిత ప్రయోగశాలలు, పరిశ్రమ నిపుణుల మెంటరింగ్, ప్రత్యక్ష ప్రాజెక్టులు, బూట్‌క్యాంప్ శిక్షణ, సాఫ్ట్ స్కిల్స్, నాయకత్వ శిక్షణ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అనుభవపూర్వక విద్యా విధానాన్ని అనుసరిస్తారు. అలాగే, శిక్షణ అనంతరం విద్యార్థులకు పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్‌లతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఐబిఎం సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందే విద్యార్థులకు గ్లోబల్ స్థాయిలో గుర్తింపు లభించే సర్టిఫికెట్లు, డిజిటల్ గుర్తింపు బ్యాడ్జ్‌లు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలనే కాక, భవిష్యత్ పరిశ్రమల అవసరాలకు తగ్గట్లుగా మానవ వనరులను తయారుచేయడం, దేశానికి అవసరమైన నూతన ఆవిష్కర్తలను తీర్చిదిద్దడం లక్ష్యంగా ఐబిఎం ముందడుగు వేసినట్లు సంస్థ బిజినెస్ అభివృద్ధి విభాగానికి నాయకత్వం వహిస్తున్న హరి రామ సుబ్రమణియన్ పేర్కొన్నారు. పరిశ్రమలలో అవసరమైన డేటా శాస్త్రం, కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, మెటీరియల్ శాస్త్రం, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి రంగాలలో విద్యార్థులు ప్రావీణ్యాన్ని సాధించడానికి ఇది సరైన వేదికగా నిలుస్తుందన్నారు. ఐబిఎం సంస్థ ప్రవేశపెట్టిన ఈ మోడల్ ద్వారా విద్యార్థులు తరగతి గదిలోనే పరిశ్రమ స్థాయి అనుభవాన్ని పొందేలా ఏర్పాట్లు చేయడం విశేషం.

## గుమ్మడి ఆంజనేయులు దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : 129 సూరారం డివిజన్ టిఎస్ఐఎసి కాలనీలో సోమవారం గుమ్మడి ఆంజనేయులు దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై గుమ్మడి ఆంజనేయులు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటులో గుమ్మడి ఆంజనేయులు కృషిని గుర్తు చేసుకున్నారు. అతిపెద్ద పారిశ్రామికవాడైన జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నాడు కార్మికుల ఆకలిని తీర్చిన వ్యక్తి గుమ్మడి ఆంజనేయులు అని, షాపూర్ నగర్ మార్కెట్ ఏర్పాటుకు ఆయన చేసిన కృషి, సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బట్ట కృష్ణ, బొడ్డు వెంకటేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ జనరల్ సెక్రటరీ సిద్ధిక్, నాయకులు చెక్క సురేష్, బర్ల శీను, సాయి బాబా, పలువురు నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# హఫీజ్ పేట్‌లో ఘనంగా అమ్మవారి పలహారబండి ఊరేగింపు

## పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : బోనాల ఉత్సవాలలో భాగంగా హఫీజ్పేట్ లో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.



అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, అన్ని మతాల వారు అంగరంగా వైభవంగ పండుగల జరుపుకునేల కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బలగం ఫెమ్ సంజయ్, యాదగిరి గౌడ్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్, ఖాజా , కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాత మల్కాజిగిరిలో ఘనంగా బోనాలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బోనాల పండుగ సందర్భంగా ఓల్డ్ మల్కాజిగిరికి చెందిన స్థానికులు తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, ఆమె ఆశీస్సులు తీసుకున్నారు.



# గంగాధర్‌కు ఘనంగా జన్మదిన వేడుకలు

## సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి పద్మ పాండురంగం దేవరుప్పుల ఆంజనేయులు ఆధ్వర్యంలో గంగాధర్ పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం గంగాధర్ తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య ఒక వేడుకల జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. నా పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పద్మ పాండురంగం , దేవరుప్పుల కుమార్, దేవరుప్పుల ఆంజనేయులు, దొడ్డ వెంకటేశ్వర్లు, మెరుగు మనోజ్ యాదవ్ పయ్యావుల సత్తయ్య, పూజారి సోమయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, ఎరుకల అంజయ్య గౌడ్, కొండ హంశారామ్, దేవేందర్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయాలు సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బోనాల ఉత్స వాలు సందర్భంగా మౌలాలిలోని పలు ప్రాంతాలలో దేవాలయాలను కాంగ్రెస్ నాయ కులు దర్శించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మౌలా లి 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్ హనుమాన్ నగర్, ఆర్టీసీకాలనీ, పిబీ కాలనీ, మోడల్ కాలనీ, సాధుల్లా నగర్, ఎస్పీ నగర్, గాంధీనగర్, గౌతంనగర్, శ్రీనగర్, మల్కాజిరిలోని అమ్మవారి దేవాలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయా లలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీ ర్వాదం తీసుకున్నారు. అనంతరం భక్తులకు, ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నాయ కులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకన్న, చుంకు శ్రీనివాస్, లోహిత్ రెడ్డి, భాస్కర్,



చందు,సలీం, అజయ్, మల్లేష్, ఎల్లం, ఫైజల్, ప్రేమ్, భాను రాజు, హరీష్, నాని, శంకర్, నవీన్, అరవింద్,భరత్, దినేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆలయాల్లో 'ఉప్పల' పూజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ఆ అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని టీ పీ సి సి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం ఆయన బోనాల పండుగ సందర్భంగా అలకపూరి లోని హౌసింగ్ బోర్డు ఫేస్ 2, కొత్త పేట ప్రజయ్ నివాస్, బండ్ల గూడ , తట్టన్నారం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా శ్రీ మహాంకాళి మాతేశ్వరి దేవాలయ

# జీర్ణోద్ధరణ పున:ప్రతిష్ట మహోత్సవం

### హాజరైన ప్రముఖులు



చార్మినార్, మేజర్ న్యూస్: హైరాబాద్ పాతబస్తీలోని హుస్సేనీ ఆలం ఓల్డ్ కాబూతర్ ఖానాలోనున్న శ్రీ మహాంకాళి మాతేశ్వరి దేవాలయ జీర్ణోద్ధరణ పున:ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పురానాపూల్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్, నాయకులు అభిషేక్ రాజ్ సక్సెనా, పవన్ పండిత్, బాబి చాచు, వైఎస్సార్ సీపీ నేత శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం ప్రతినిధి కాళిదాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# మెదడును నిర్లక్ష్యం చేయవద్దు

● నేడు అంతర్జాతీయ మెదడు దినోత్సవం ● డా. ఎం. జయశ్రీ, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ ● కిమ్స్ హాస్పిటల్స్,



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వయసుతో సంబంధ లేకుండా నిత్యం ఎంతో మంది ప్రజలు న్యూరాలజీ సమస్యలతో బాధపడుతున్నారు. మానవ శరీరంలో అతి కీలక పాత్ర పోషించేది మెదడు. అయితే దీనిపై తీవ్రమైన ఒత్తిడి పెరగడంతో అనేక సమస్యలు వస్తున్నాయి. అయితే మెదడును మనం ఎంత పదిలంగా చూసుకుంటే అది మనకు అంత సహకరిస్తుంది. మెదడుపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 22న అంతర్జాతీయ మెదడు దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతారు .ఈ యేడు వయసుల వారికి అన్ని వయసుల వారికి మెదడు ఆరోగ్యం అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు.అంటే మెదడు అనేది అన్ని వయసుల వారికి ఎంతో అవసరమో అనేది ఈ థీమ్ తెలుపుతుంది. కొన్ని న్యూరాలజీ జబ్బులకు పూర్తిగా నయం చేసే ట్రీట్మెంట్ అందుబాటులో లేదు. అందుకే ఇలాంటి జబ్బులను ప్రాథమిక దశలోనే గుర్తించడానికి అవసరమైన అవగాహన కల్పించడం తప్పనిసరి. ఇలాంటి జబ్బులు రాకుండా కూడా జాగ్రత్తలు తీసుకోవడం కూడా తప్పనిసరి. ప్రపంచ మెదడు దినోత్సవం సందర్భంగా స్ట్రోక్ గురించి ప్రాథమిక అవగాహన.

**బ్రెయిన్ స్ట్రోక్ (పక్షవాతం గురించి అవగాహన):** ఒకప్పుడు 50 ఏళ్లు దాటిన వారు బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యే వారు. ఇప్పుడు 20 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు వారు స్ట్రోక్ కు గురై చికిత్స కోసం వస్తున్నారు. మధ్య వయస్సు వారు పక్షవాతం బారిన పడటంతో వారి కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతున్నాయి. అందుకే స్ట్రోకు గురైన తరువాత ప్రతి నిమిషం విలువైనదే. బ్రెయిన్ స్ట్రోక్ అంటే ఏమిటి? : ఎలాంటి ముందస్తు సూచనలు లేకుండా, మెదడుకు ఆక్సిజన్, పోషకాలను తీసుకెళ్లే రక్తనాళాలకు అవరోధం కలగడం లేదా చిట్లడం వల్ల మెదడులోని కొంత భాగం మరణానికి దారితీసి స్ట్రోక్కు గురవుతారు.

పక్షవాతానికి కారణాలివే: యువత ఎక్కువగా స్ట్రోకు గురవడానికి ప్రధాన కారణం స్మోకింగ్, ఆల్కాహాలు(పోగతాడం, మద్యం సేవించడం). జీవన విధానంలో మార్పులు,రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ ఎక్కువ, ఊబకాయం, గుండె జబ్బులు, ఈస్ట్రోజన్ కలిగి ఉన్న హార్మోన్ థెరపీలు, గర్భనిరోధక మాత్రలు వాడిన మహిళల్లో స్ట్రోక్ వచ్చే అవకాశము ఎక్కువ. కొంత మందిలో పుట్టుకతోనే జన్యుపరమైన లోపాల కారణంగా రక్తం గడ్డకట్టే గుణం ఉండి పక్షవావం రావచ్చు. అన్యూరిజం వంటి రక్తనాళాల గోడలు బలహీనంగా ఉండటం వల్ల పక్షవాతం రావచ్చును.పక్షవాత ములో రకాలు : ఇస్కీమిన్ స్ట్రోక్ : రక్తనాళంలో అడ్డంకుల కారణంగా ఈ విధమైన స్ట్రోక్ వస్తుంది. పక్షవాతానికి గురయ్యే వారిలో 80% ఈ రకమైన పక్షవాతానికే గురవుతారు.

**హెమరేజిక్ స్ట్రోక్ : రక్తనాళం చిట్లడం వల్ల వస్తుంది. పక్షవాతాన్ని గుర్తించడం ఎలా?..** 1. ఒకవైపు చేయి, కాలు పనిచేయక పోవడం, ఫలితంగా నడవటానికి ఇబ్బంది పడటం 2. ఆకస్మాత్తుగా తల తిరగడం శరీరంలో బ్యాలెన్స్ కోల్పోవడం,3. మూతి ఒకవైపుకు వంకరగా పోవడం

4. మాట్లాడే విధానం సరిగా లేకపోయినా లేదా ముద్దగా మాట వస్తున్నా కూడా స్ట్రోక్ గా అనుమానించాలి. 5. దృష్టి యొక్క ఇబ్బందులు: వ్యక్తి సడన్ గా చూపు కోల్పోవడం వస్తువులు రెండుగా కనిపించడం కూడా చూస్తాము. 6. ఆకస్మాత్తుఆ, తీవ్రమైన తలనొప్పి రావడం, వాంతులు రావడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు రావచ్చు. స్ట్రోక్ ను నిర్ధారించడం ఎలా?: స్ట్రోక్ అనేది అత్యవసర పరిస్థితి. కనుక స్ట్రోక్ యొక్క రోగ నిర్ధారణ వేగంగా జరగాలి మరియు ఎలాంటి రకమైన స్ట్రోక్ వచ్చిందో తెలుసుకోవడం తప్పనిసరి. దాని కోసం సిటీ స్కాన్, ఎం.ఆర్.ఐ బ్రేయిన్ వంటి పరీక్షలు అవసరం అవుతాయి.స్ట్రోక్ వచ్చిన తరువాత మొదటి 4- 5 గంటలు అత్యంత కీలకం: చికిత్స విధానాలు: చికిత్స యొక్క విధానం స్ట్రోక్ రకంపై ఆధారపడి ఉంటుంది. రక్తనాళములో అడ్డంకుల వల్ల వచ్చే స్ట్రోక్లో (ఇస్కీమిక్ స్ట్రోక్) థ్రాంబో లైటిక్ థెరపి, మెకానికల్ థ్రాంబెక్టమి వంటివి ఉంటాయి. ఇలాంటి ట్రీట్మెంట్ వల్ల తొందరగా సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంటుంది.

## బీసీల రిజర్వేషన్ల కై ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి వ్యూహం అభినందనీయం

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి రామన్ గౌడ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకై ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వ్యూహం అభినందనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి రామన్ గౌడ్ కొనియాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్యా, ఉద్యోగాల్లో సైతం ఇచ్చిన మాట మేరకు రిజర్వేషన్లను కల్పించేందుకు శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి అమోఘమన్నారు. ఇన్నాళ్లుగా దీనిపై సిద్ధాంతాలు లేని రాజకీయ పార్టీలు చేస్తున్న విష ప్రచారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పన్నిన వ్యూహాలతో పటాపంచలైందని తెలిపారు. సోమవారం నుండి ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలలో బీసీ బిల్లు పై చర్చ జరిపించేందుకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీతో కలిసి ప్రధాని మోడీ కి రేవంత్ రెడ్డి వివరించేందుకు చేస్తున్న ప్రయత్నం అద్వితీయమన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ఎంపీలను కూడగట్టి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నగా వారి చిత్తశుద్ధిని తెలియపరుస్తుందన్నారు. ఎంపీలకు కుల గణన, రిజర్వేషన్ల కల్పన వంటి వాటిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో ముఖ్యమంత్రి తెలియపర చడం చారిత్రాత్మక మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నం తిరుగులే నిదిగా చెప్పారు. బిజెపి ప్రభుత్వం డెడికేషన్ కమిటీ ద్వారా నిర్ణయించిన ఈ రిజర్వేషన్లకు, పార్లమెంటులో చట్టబద్ధత కల్పించి రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి తమ నిబద్ధతను నిరూపించుకోవాలని కోరారు. ఈ విషయంలో బీసీలను వంచించే ప్రయత్నం బిజెపి పార్టీ చేస్తే , భవిష్యత్తులో తెలంగాణలో వారికి నూకలు చెల్లినట్లేనని హెచ్చరించారు . ఇచ్చిన హామీ వేరకు బీసీలకు రిజర్వేషన్లు కల్పించే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 100 శాతం కట్టుబడి ఉన్నట్లుగా ,ఈ ఘటనతో తేటతెల్లమైందని అన్నారు. ఈ విషయంలో తమ వైఖరిని నిరూపించుకోవాల్సిన సమయం బీజేపీ, ఇతర రాజకీయ పార్టీలకు ఆసన్నమైందని రామన్ గౌడ్ స్పష్టం చేశారు.

## తుమ్మలపల్లిలో ఘనంగా పోచమ్మ, మైసమ్మల బోనాల ఉత్సవాలు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:21): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో ఘనంగా పోచమ్మ, మైసమ్మ దేవతల బోనాల పండుగ ను జరుపుకొన్నారు అని గ్రామ బంగారు అంజయ్య తెలిపారు. బంగారు అంజయ్య మాట్లాడుతూ మా గ్రామములో నీ అన్ని కులాలవారు బోనాల పండుగ జరిపారు.

## సత్కారం..




శ్రీ ఆర్యాణి సకల కళా వేదిక శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ కరీంనగర్ లో నిన్న జరిగిన కవుల సమ్మేళనంలో భారత విభూషన్ అనే పురస్కారంతో డాక్టర్ ఏలిపి రత్న ప్రసాద్ గారిని సన్మానించడం జరిగింది - **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## 'ఆ చల్లని సముద్రగర్భం' వీడియో ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్న్యూస్ : 'ఆ చల్లని సముద్రగర్భం' -మహాకవి దాశరథి గీతాన్ని ప్రముఖ గాయని 'తెలుగు కోకిల' భూదేవి వీడియో సాంగ్ గా రూపొందిచారు. ఈ గీతాన్ని రిటైర్డ్ ఐఎఎస్ కేవీరమణాచారి తన కార్యాలయంలో ఆవిష్కరించారు.భూదేవిని అభినందించారు. తనికెళ్ళ భరణి వ్యాఖ్యానం అందించారు.వందేమాతరం శ్రీనివాస్ సంగీతం

## కళాసారథి 'జీవీఆర్' ఇక లేరు!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధినేత కళాసారథి 'గుదిబండి వెంకటరెడ్డి'(84) ఇకలేరు.సోమవారం ఉదయం 6గం.లకు విజయవాడలో తుదిశ్వాస విడిచారు. వీరు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అయినా వీరు కళాసేవను చివరిదాక కొనసాగించడం విశేషం! జూలై 8న విజయంలో భాగస్వామ్యం జంటలకు ఆయన ఘనసత్కారం చేసారు.5 జూలై రావూరిభరద్వాజ జయంతిని ఆయన నిర్వహించారు త్యాగరాయగానసభలో . కృష్ణాజిల్లా కుందేరులో 1942 ఏప్రిల్ 2న జన్మించారు జీవీఆర్.ఉమ్మడి సచివాలయంలో వివిధ హోదాల్లో జీవీఆర్ బాధ్యతలు నిర్వహించారు.2000సంవత్సరంలో ఉపకార్యదర్శిగా పదవీవిరమణ చేసారు జీవీఆర్.సాంస్కృతిక రంగంలో ప్రవేశించి 65సంవత్సరాలు పూర్తిచేసుకున్నారు.1995-2009 ఆరాధన సంస్థ,2002 నుండి జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ స్థాపించారు గుదబండికళాసారథి, కళావశిష్ట,కళాతేజ, కళామైత్రేయ..తదితర బిరుదులతో వివిధ కళాసంస్థలు జీవీఆర్ను గౌరవించాయి.జీవీఆర్ మృతికి కళాసంస్థల అధినేతలు లోకం కృష్ణయ్య, రిటైర్డ్ ఐఏస్ కేవీ రమణాచారి, కిన్నెర రఘురాం, వంశీ రామరాజు,యువకళావాహని లంక లక్ష్మీనారాయణ, ,పెద్దూరివెంకటదాసు,వీవీరాఘవరెడ్డి,..తదితరులు జీవీఆర్ మృతిపట్ల సంతాపం తెలిపారు. జీవీఆర్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## షార్ట్ ఫిల్మ్‌కు బహుమతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బొబ్బిలి పోలీస్ విభాగం వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జరిపిన షార్ట్ ఫిలిమ్స్ కాంపిటీషన్లో కళారత్న కసుకుర్తి కృష్ణయ్య, "దృఢ సంకల్పం" అనే షార్ట్ ఫిలిం ప్రథమ బహుమతిగా రావడం జరిగింది.ఈమెరకు క్రిష్ణయ్య ఓ ప్రకటనలో తెలిపారు



మల్కాజిగిరిలో ఉజ్జయని మహంకాళి అమ్మ వారి బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సోమవారం ముదిరాజ్ సంఘం మల్కాజిగిరి కమిటీ ఆధ్వర్యంలో జాతరకు విచ్చేసిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు

**- మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# శ్రీఅక్కన్న-మాదన్న దేవాలయాన్ని సందర్శించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ దంపతులు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃబోనాల ఉత్సవాల్లో భాగంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తన సతీమణి లలితా ఆనంద్‌తోకల్సి సోమవారం పాతబస్తీ హరిబౌళిలోని శ్రీ అక్కన్న-శ్రీమాదన్న ఆలయాన్ని సందర్శించి, అక్కడి ఘటాల ఊరేగింపులో పాల్గొని ఘటాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, ప్రారంభించారు. అనంతరం సి.పి. సి.వి.ఆనంద్ మాట్లాడుతూ శ్రీఅక్కన్న-మాదన్న ఆలయానికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని,1675లో కుతుబ్‌షాహీ పాలనలో పదేళ్ళపాటు ఇక్కడ పూజలు జరిగేవని, అక్కన్న,మాదన్నల మరణం తర్వాత పూజలు నిలిపివేయబడ్డాయన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తిరిగి ఈ గుడిని నిర్మించి, పూజలు,ఉత్సవాలను ప్రారంభించడం జరిగిందని,చరిత్రలో శ్రీమహంకాళి అమ్మవారు ప్లేగు వ్యాధి,మూసి వరదలు సంభవించినప్పుడు అమ్మవారు ఇక్కడి ప్రజలను కాపాడి,రక్షించడంవల్లనే,నాటినుంచి నేటివరకు నగరవాసులు అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలు సమర్పించడం అనవాయితీగా వస్తుందన్నారు. ఈసారి ఇక్కడి ఆలయంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖలు ప్రత్యేక చర్యలు తీసుకుని,గతంలో ఏన్నడు లేనివిధంగా ఈసారి బోనాల పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించడంపట్ల ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేసినట్లు, స్నాచింగ,పిక్ పాకెటింగ్,చైన్ స్నాచింగ్,ఈవ్ టీజింగ్‌వంటి నేరాలను నివారించేందుకు షీ టీమ్‌తోపాటు క్రైమ్ టీమ్‌లను రంగంలోకి దింపినట్లు ఆయన చెప్పారు. ఈ ఘటాల ఊరేగింపు హరిబౌళిలోని ఆలయంనుంచి ప్రారంభం అయి,పుర వీధులగుండా గౌలిపురా,లాల్ దర్వాజా, షా అలీబండమీదుగా నయాపూల్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,ట్రాఫిక్ జాయింట్ సి.పి.డి. జోయల్ డేవీస్, స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వరావు, సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా,సి.ఏ.ఆర్.డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి,ట్రాఫిక్ డి.సి.పి. వెంకటేశ్వర్లు,టాస్క్‌ఫోర్స్,నగర పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సినెపోలిస్ లూలూ మాల్‌లో లేజర్ ప్రొజెక్షన్ అప్‌గ్రేడ్‌తో హైదరాబాదులో టెక్నాలజీ ఆధారిత సినీమా ఆవిష్కరణ




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రీమియం మువీ ఎక్స్‌పీరియెన్స్‌లో ప్రపంచ నేతగా ఉన్న తొలి అంత ర్జాతీయ సినిమా హాల్ బ్రాండ్ సినెపోలిస్ ఇండి యా, హైద రాబాద్‌లోని తన లూలూ మాల్ ప్రాపర్టీలో శక్తివంతమైన టెక్నాలజీ అప్‌గ్రేడ్‌తో సినిమాహాల్ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలో ప్రారంభించిన హైదరాబాద్ మాక్రోఎక్స్‌ఈ ఫ్లాగ్‌షిప్ సెనిమా అయిన సినెపోలిస్ విజయవంతంగా నిలిచిన తర్వాత, ఇప్పుడు సినెపోలిస్ లూళూ మాల్లోని అన్ని స్క్రీన్లలో లేజర్ ప్రొజెక్షన్ను ప్రవేశపెడుతోంది. ఈ సందర్భంగా సినెపోలిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ దేవాంగ్ సంపత్ మాట్లాడుతూ హైదరాబాద్ మాకు ఒక కీలక మార్కెట్. ఇక్కడి ప్రేక్షకులకు నూతనతను అందించడంలో ముందుండటం మాకు గర్వకారణం. మాక్రోఎక్స్‌ఈ ఫార్మాట్‌తో టీఎన్‌ఆర్ ప్రారంభించిన తర్వాత, ఇప్పుడు లేజర్ ప్రొజెక్షన్ అప్‌గ్రేడ్‌తో మా టెక్నాలజీపై నిబద్ధతను మేము మరింత బలపరిచాం. దీని ద్వారా ప్రపంచ స్థాయి సినిమా అనుభవాన్ని అందించాలనే లక్ష్యాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ఈ వ్యూహాత్మక అప్‌గ్రేడ్ సినెపోలిస్ ఇండియా మిషన్‌లో భాగంగా ఉంది - టెక్నాలజీ, కంఫర్ట్ మరియు కథన నైపుణ్యాన్ని కలపడం ద్వారా భవిష్యత్‌కు అనుగుణమైన సినీ వాతావరణాన్ని దేశవ్యాప్తంగా నిర్మించడమే లక్ష్యం.

# మాజీ సర్పంచ్ కావలి కృష్ణ కృషితో నర్సప్పగూడలో తీరిన కరెంట్ కష్టాలు

- తరుచు కరెంట్ కోతలతో దశాబ్ధాల కాలంగా ఇబ్బందులు పడ్డ గ్రామస్థులు
- ప్రజల ఇబ్బందులను ఎమ్మెల్యే వీర్లపల్లి, జిల్లా అధికారులకు వివరించి గ్రామంలో 24గంటల నిరంతర విద్యుత్‌కు మాజీ సర్పంచ్ చొరవ
- కరెంట్ కష్టాలు తీరుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్న నర్సప్పగూడ గ్రామస్థులు



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 21): పక్కింటోళ్ళకు సమస్యవస్తే పట్టించుకోనివారున్న ఈ రోజుల్లో గ్రామస్థుల ఇబ్బందులను తన ఇబ్బందిగా ఫీలై ఆ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషిచేసి సఫలుడైన ఆ మాజీ సర్పంచ్‌కు గ్రామస్థులంతా జేజేలు పలుకుతున్నారు. నాయకుడంటే నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడంలో ముందుం డాలనేందుకు ఆ మాజీ సర్పంచ్ నిదర్శనమని గ్రామస్థులు, యువకులు కొనియాడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల హాయం మొదలు మొన్నటి బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయం వరకు నందిగామ మండలం నర్సప్ప గూడలో వేళాపాళాలేని విద్యుత్ కోతలతో గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. గ్రామానికి విద్యుత్ సరఫరా అయ్యే లైన్ ఓవర్ లోడ్‌తో పాటు వ్యవసాయ పొలాలకు సైతం సరఫరా అవుతుండడంతోనే గ్రామంలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా వుండేవని స్థానికులు తెలిపారు. ఈమేరకు నర్సప్పగూడ గ్రామస్థుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలన్న దిశగా ఆ గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత కావలి కృష్ణ స్థానిక యువతతో కలిసి అహర్నిషలు కృషి చేశారు. విద్యుత్ సమస్యను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, సంబంధితశాఖ ఉన్నతాధికారులకు వివరించి వెంటనే తగిన చర్యలు చేపట్లాని పలుమార్లు వారిని కలిసి నివేదించినట్లు తెలిపారు. ఈక్రమంలో మాజీ సర్పంచ్ కావలి కృష్ణ కృషి ఫలించి ఎమ్మెల్యే వీర్లపల్లి సహకారంతో నర్సప్పగూడ గ్రామపంచాయతిలో శిధిలావస్థకు చేరిన విద్యుత్ స్థంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త స్థంభాలు ఏర్పాటుచేయడంతో పాటు గ్రామానికి 24గంటలపాటు నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేయించినట్లు గ్రామస్థులు, నాయకులు వివరించారు. సుమారు 30యేండ్ల కాలంగా విద్యుత్ కోతల మూలంగా ప్రధానంగా వేసవిలో ఉక్కపోతనే కాకుండ రాత్రిపూట అంధకారమయం కావడంతో చిన్నారులు, వృద్ధులు, మహిళలు బయటకు రాలేని పరిస్థితి ఉండేదని, తమ ఇబ్బందులను గుర్తించి నిరంతర విద్యుత్‌కు కృషిచేసిన మాజీ సర్పంచ్ కావలి కృష్ణ మేలును మరువలేమని గ్రామస్థులు కొనియాడారు.



### ప్రజాసమస్యల పరిష్కారంపై పట్టున్న లీడర్ మా మాజీ సర్పంచ్



గుండాల నరేందర్ ముదిరాజ్ - నర్సప్పగూడ

గత ముప్పై యేండ్లుగా వేళాపాలా లేని విద్యుత్ కోతలతో మా నర్సప్పగూడ గ్రామస్థులు ఇబ్బందిపడ్డారు. గ్రామస్థుల సమస్యను తన సమస్యగా భావించి మాజీ సర్పంచ్ కావలి కృష్ణ గ్రామంలో 24 గంటల విద్యుత్ కొరకు ఎంతగానో కృషిచేసినందుకు అందరం ఆనందం వ్యక్తం చేస్తున్నాం. ప్రజా సమస్యల పరిష్కారంపై పట్టున్న లీడర్ కావలి కృష్ణ. రాబోవు ఎన్నికల్లో మా గ్రామస్థులంతా ఆయనకే అండగా ఉంటాం.

### విద్యుత్ సమస్య పరిష్కరించిన మాజీ సర్పంచ్‌కు కృతజ్ఞతలు

కాట్న బాల్‌రాజ్ - నర్సప్పగూడ



నర్సప్పగూడ గ్రామస్థులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతల సమస్యను ఎప్పటికప్పుడు సంబంధితశాఖల అధికారులు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వివరించి ప్రజల సమస్యను దూరం చేసిన మాజీ సర్పంచ్ కావలి కృష్ణకు మా గ్రామస్థులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు. సర్పంచ్, ఎంపిటిసి లాంటి పదవిలొ లేకున్నా గ్రామానికి 24గంటల నిరంతర విద్యుత్ కొరకు ఆయన అవిశ్రాంతంగా శ్రమించి గ్రామంలో వెలుగులు నింపినందుకు ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా బోనాల ఉత్సవాలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 21) ః చేవెళ్ల మండలంలో సోమవారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మండలంలోని ఆలూరులో కట్ట మైసమ్మ, ముడిమ్యాల మైసమ్మ మడికట్టు బండ్ల బోనాలు, గొల్లగూడపోచమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పునాకాలు, డప్పుచప్పుళ్లతో బోనాల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. గ్రామ దేవతలైన మైసమ్మ, పోచమ్మ అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఊరేగింపులో ఆలూరు మాజీ సర్పంచ్ విజయలక్ష్మినర్సింలు, మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేష్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, గొల్లగూడ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మెన్ శంకరయ్య, కమిటీ సభ్యులు ముకుంద్‌గౌడ్, శంకర్‌గురుప్రసాద్, మనోహర్‌గౌడ్, శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## గండిపేట్ మండలంలో ఘనంగా బోనాల సంబరాలు



గండిపేట్ మేజర్ న్యూస్ ( జూలై 21) బోనాల పండుగ సందర్భంగా గండిపేట్ మండలంలో ఆదివారం బోనాల తో పాటు సోమవారం ఘట్టాలను అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలతో పలు ప్రాంతాలలో బోనాలను ఘనంగా నిర్వహించారు. నార్సింగి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ఏర్పాట్లను చేశారు. హైదర్ షాకోట్ గ్రామంలో సోమవారం పలహారం బండి ఊరేగింపులో భారీగా భక్తులు మోక్కులను చెల్లించుకున్నారు.